# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440


సర్క్యులర్ నెం.11/2022

తేది.11-07-2022

హైదరాబాద్.

## డియర్ కామ్రేడ్స్,

మన రాష్ట్ర కార్యవర్గ సమావేశములు తేది. 18-06-2022 న జరిగినవి. అవి సజావుగా జరుగటానికి సహకరించిన మీ కందరికి ధన్యవాదములు. దూర ప్రయానాలు అనకుండా అన్ని జిల్లాల నుండి కామ్రేడ్‌లు వచ్చారు. వారికి అభినందనలు. ముఖ్యముగా హైదరాబాద్ లో 60 మందికి పైగా మహిళా కామ్రేడ్‌లు రావటము సంతోషకర పరిణామము. ముఖ్యంగా కా॥ వి.కె. ముత్తు, కా॥ లక్ష్మయ్య, కా॥ మల్లేశ్, కా॥ వేణుగోపాల్, కా॥ కరుణాకర్ రెడ్డి, కా॥ భాస్కర్, కా॥ విజయ్, కా॥ యాదిరెడ్డి, కా॥ ముత్యాలు గార్లు చాలా సహకరించినారు. వారికి ధన్యవాదములు. మరి మన సర్కిల్ అధ్యక్షులు వచ్చిన వారందరికి భోజన సదుపాయము కల్పించారు. అందరి మన్ననలు పొందారు వారికి కృతజ్ఞతలు. మన జి.ఎస్., సి.జి.ఎం.టి,, పి.హెచ్.ఎం.టి. గార్లు కూడా వచ్చి మంచి సందేశాలు ఇచ్చారు. వారికి వందనాలు తెలియజేస్తున్నాను. సర్కిల్ కార్యాదర్శి అభ్యర్థన మేరకు కా॥ సి. విలాస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రూ. 10,000/-లు సర్కిల్ యూనియన్‌కు విరాళముగా ఇచ్చారు. అదే విధంగా కా॥ పి. శ్రీనివాస్ టి.టి. మంచిర్యాల గారు రూ. 5,000/-లు, సర్కిల్ యూనియన్‌కు విరాళంగా ఇచ్చారు. వారికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియజేస్తున్నది.

2) 3వ వేజ్ రివిజన్‌పై అందోళన పడవలసిన అవసరము లేదు. దయచేసి తప్పుడు ప్రచారాలు నమ్మకండి మరియు తప్పుడు సంకేతాలు ఇవ్వకండి. మనము నిబద్ధతతో పని చేస్తున్నాము. కొంత ఆలస్యము జరిగింది దానికి కారణము కరోనా మహామ్మారి మరియు కేంద్ర ప్రభుత్వము మరియు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ మొండి తనము అని గ్రహించాలి. వారిని ఒప్పించి 3వ వేజ్ రివిజన్ తేవటానికి ఎన్.ఎఫ్.టి.సి. కట్టుబడియున్నది. దానికే యూనిటి గూర్చి ఎన్ని త్యాగాలకైనా సిద్ధం, గుర్తించాలి. 3వ వేజ్ రివిజన్ రావడానికి అడ్డంకులు అధిగమించటనికి ప్రయత్నాలు ముమ్మరం చేసాము. నిరుత్సాహపడవలసిన పనిలేదు. స్టాగ్నేషన్‌లు తెచ్చిన మహాశయులే ఈ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. వారి విచక్షణా జ్ఞానంకే వదిలివేస్తాము. పిరికితనాన్ని నూరి పోయుట కొందరికి వెన్నతో పెట్టిన విద్య అని గ్రహించాలి.

3) మన యూనియన్ 6వ ఆల్ ఇండియా వార్షిక సమావేశములు ఆగస్టు 28, 29, 30 తేదీలలో రాంచి (జార్ఖండ్) పట్టణములో జరుపాలని నిర్ణయించారు. డెలిగేట్ ఫీస్ రూ. 2,000/-లుగా యుంటుంది. జూన్ 2022 సభ్యత్వము ప్రకారము మన రాష్ట్రనికి 10 మంది డెలిగేట్లు, 15 మంది విజిటర్స్‌గా సి.హెచ్.క్యూ. గుర్తించినది. జిల్లాలోని సభ్యత్వం ప్రకారము ఏ జిల్లా నుండి ఎంత మందికి ఎల్జిబులిటీ యుంటుందో మీకు తెలియచేశాను. రాష్ట్రాలకు కేటాయించిన వారికన్న ఎక్కువగా వచ్చినచో వసతి, భోజన సదుపాయములు ఎవరికి వారే బాధ్యులు. ఆహ్వాన సంఘము వారు సి.హెచ్.క్యూ. నిర్ణయించిన వారికే వసతి, భోజన సదుపాయము కల్పిస్తామని తెలియజేసింది. గ్రహించాలని మరో మారు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఈ పరిస్థితులలో సమావేశములు పెట్టుట అషామాషీ కాదు. కావున అమృత్‌సర్‌లో లాగా 3000 లకు పైగా ప్రతినిధులు వస్తే చాలా కష్టము. కావున సి.హెచ్.క్యూ. నిర్ణయానికి అందరము కట్టుబడి యుండాలని విజ్ఞప్తి.

3) తేది.01-07-2022 నుండి 5.5% ఐ.డి.ఎ.పెరిగింది. అంటే 185.3+5.5- 190.8%/ఐ.డి.ఎ. తేది.01-07-2022 నుండి వర్తిస్తుంది. దీనిపై డి.పి.ఇ.ఆర్డర్లు ఇచ్చింది.

5) ఇప్పుడు మన ముందున్న సమస్యలు 3వ పేజ్ రివిజన్‌ను సాధించుట, న్యూ ప్రమోషన్ పాలసీ తెచ్చుట, టి.టి., జె.ఇ.పరీక్షలు జరిపించుట. మన యూనియన్‌కు తేది. 23-09-2022 వరకు గుర్తింపు యున్నది. కావున ఎన్నికల నోటిఫికేషన్, గుర్తింపు పూర్తి అయిన తరువాత రాగలదు. ఎన్నికలలో పోటీ చేసే వారి నుండి మాత్రము అప్లికేషన్లు తేది. 06-07-2022న పిలిచారు. తేది. 05-08-2022 లోగా అప్లై చేయాలి. కావున నోటిఫికేషన్ వచ్చిన తరువాత ఎన్నికల తేది, మిగతావి తెలియగలవు. బ్యాలెట్‌లో మన గుర్తు ఏ నెంబరులో రాగలదో అది తేది. 26-08-2022న తెలియగలదు. వేచియుండాలి. పుకార్లు నమ్మవద్దని విజ్ఞప్తి.

6) బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజిమెంట్ పై మన యూనియన్ చేసిన వత్తిడి వల్ల ఎట్టకేలకు జె.ఇ. పరీక్ష నిర్వహించటానికి తేది. 08-07-2022 న నోటిఫికేషన్ విడుదల చేసింది. జె.టి.ఓ. పరీక్షకు ఇచ్చిన నోటిఫికేషన్ తరహాలో జె.ఇ. పరీక్షలకు చాలా రోజుల నుండి ఎదురు చూస్తున్న వారికి నిరాశ కలిగింది. మ్యాన్ పవర్ డిస్టిబ్యూషన్ పేరుతో అన్ని క్యాడర్లలో పోస్టులను కుదింపు చేసింది. ముఖ్యంగా జె.టి.ఒ. / జె.ఇ. క్యాడర్లలో చాలా అన్యాయం జరిగింది. మ్యాన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ పేరుతో వి.ఆర్.ఎస్. కన్న ముందు 34,646 జె.ఇ.పోస్టులను 7119 లకు కుదింపు చేశారు. ఇప్పుడు 412 వేకెన్సీలను గుర్తించి పరీక్ష నిర్వహిస్తామని చెప్పుట విచారకరము. ఇవి 15 సర్కిల్లలలోనే యున్నవని చెప్పుచున్నారు. దీనిని సి.హెచ్.క్యూ. సీరియస్‌గా తీసుకుంది. సంబంధిత అధికారులతో మాట్లాడుట మరియు చర్యలు మొదలు పెట్టింది. మన రాష్ట్రంలో 12 వెకెన్సీలున్నవి. (7 ఒ.సి, 3 ఎస్.సి, 2 ఎస్.టి. 2 పి.డబ్ల్యూ.డి) ఈ పరీక్ష ఆన్‌లైన్ లో తేది. 16-10-2022న జరుగునని చెప్పారు. ఇది నేషనల్ కౌన్సిల్ నిర్ణయానికి వ్యతిరేఖముగా యున్నది. దీనిపై ఎన్.సి.లో చర్చ జరిగింది. జె.ఇ/ టి.టి. పరీక్షలు ఆన్‌లైన్‌లో కాకుండా పరీక్షలు వ్రాసే పద్ధతిలో జరుపాలని కోరగా దానిపై సూచన ప్రాయంగా ఒప్పుకున్నది. దీనిని ఇప్పుడు పక్కకు పెట్టారు. నెగెటీవ్ మార్కింగ్ పై గూడ మనము నిరసన చేసి వ్యతిరేకించాము. మేనేజ్‌మెంట్ పరిశీలిస్తామని చెప్పి వారి ఇష్టాను సారముగా పరీక్ష నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష పెడ్తున్నామని తెలియజేయుట చాలా విడ్డూరంగా యున్నది. ఈ పరీక్ష కూడా ఇయర్ వైజ్ వెకెన్సీలను లెక్కలోనికి తీసుకోకుండా 2020 ని సూత్రప్రాయంగా ఎన్నుకొనుటలో అర్ధము వారికే తెలియాలి, అంటే తరువాత జరిగే టి.టి. పరీక్షలో కూడా మేనేజ్‌మెంట్ మొండి చేతిని చూపించవచ్చునని అర్ధమవుతుంది. కావున మన యూనియన్ ఈ పద్ధతికి వ్యతిరేఖంగా ఒక కార్యక్రమము చేపట్టాలని కేంద్ర యూనియన్‌కు తెలియచేస్తున్నాము గుర్తించాలి.

కావున మీరందరు నిరాశ, నిస్పృహలకు లోనుకాకుండా ధైర్యంగా ముందుకు వెల్తూ 3వ వేజ్ రివిజన్ సాధించుటకు మరియు న్యూ ప్రమోషన్ పాలసీ తెచ్చుటకు ఐక్యమత్యంగా పోరాడుదామని విజ్ఞప్తి

వి. రా...

(వి. రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి,

తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**